ప్రజాకలం
ఆదివారం, ఫిబ్రవరి 4, 2024

# మళ్లీ తెరపైకి దక్షిణ దేశం

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్‌పై విపక్షాలు అసహనం వ్యక్తం చేశాయి. సామాన్యులకు ఊరటనిచ్చే అంశం బడ్జెట్‌లో లేదని విమర్శించారు. అయితే, కర్ణాటక కాంగ్రెస్ నేత, లోక్‌సభ ఎంపీ డీకే సురేశ్ దక్షిణ భారతాన్ని ప్రత్యేక దేశంగా చేయాలని డిమాండ్ చేస్తూ నిరసనకు దిగారు. కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ సోదరుడు డీకే సురేశ్ పార్లమెంటు వేదికగా చేసి ప్రకటన దేశవ్యాప్తంగా పెద్ద దుమారమే రేగుతోంది. మధ్యంతర బడ్జెట్‌పై బెంగళూరుకు చెందిన కాంగ్రెస్ ఎంపీ డీకే సురేష్ మాట్లాడుతూ.. ఇది ఎన్నికల బడ్జెట్ అని అన్నారు. పథకాలకు కొన్ని సంస్కృత పేర్లు, హిందీ పేర్లు ప్రవేశపెట్టారన్నారు. కేంద్రం దక్షిణ భారత రాష్ట్రాలకు జీఎస్టీ, ప్రత్యక్ష పన్నుల్లో వాటా ఇవ్వడం లేదని ఆరోపించారు. దక్షిణ భారత రాష్ట్రాలు అన్యాయానికి గురవుతున్నాయని, దక్షిణాది రాష్ట్రాల నుంచి వసూలు చేసిన సొమ్మును ఉత్తర భారత రాష్ట్రాలకు ఇస్తున్నారని మండిపడ్డారు. ఇది ఇలాగే కొనసాగితే ప్రత్యేక దేశం కోసం డిమాండ్ చేయాల్సి వస్తుందని హెచ్చరించారు డీకే సురేశ్. కేంద్రం రాష్ట్రాల నుంచి రూ. 4 లక్షల కోట్లకు పైగా వసూలు చేస్తోందని, దానికి ప్రతిఫలంగా అందుతున్నదీ స్వల్పం అన్నారు. దీన్ని సరిదిద్దుకోకుంటే దక్షిణాది రాష్ట్రాలన్నీ ప్రత్యేక దేశాన్ని డిమాండ్ చేస్తూ గళం విప్పాల్సి వస్తుందని హెచ్చరించారు. ఎంపీ డీకే సురేశ్ చేసిన ప్రత్యేక దేశం వ్యాఖ్యలను కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఖండించారు. 'దేశాన్ని విచ్ఛిన్నం చేసేలా మాట్లాడే వారెవరైనా.. ఏ పార్టీకి చెందిన వారైనా సరే.. సహించేదీ లేదన్నారు మల్లికార్జున్ ఖర్గే. కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు మనం ఒక్కటేనని, మనం ఒక్కటిగానే ఉంటామని స్పష్టం చేశారు. డికె సురేష్ ప్రత్యేక దేశం డిమాండ్‌పై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే శుక్రవారం రాజ్యసభలో ప్రకటన చేశారు. డీకే సురేశ్ వ్యాఖ్యలపై భారతీయ జనతా పార్టీ ఎంపీలు తీవ్రస్థాయిలో అభ్యంతరం చెప్పారు. కాంగ్రెస్ నాయకులు క్షమాపణలు చెప్పాలని బీజేపీ డిమాండ్ చేసింది. ఆఐ సురేష్ భారత రాజ్యాంగంపై దాడి అని, దేశ సార్వభౌమత్వాన్ని, సమగ్రతను అవమానించేలా మాట్లాడారని, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి మండిపడ్డారు. తమ పార్టీ ఎంపీ వ్యాఖ్యలపై కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని లోక్‌సభ ఎథిక్స్ కమిటీకి సూచించాలని డిమాండ్ చేశారు జోషి. మరోవైపు బీజేపీ ఎంపీ తేజస్వి సూర్యతో మాటల యుద్ధానికి దిగిన డీకే సురేష్ తన వ్యాఖ్యలను సమర్థించుకున్నారు. ఈమేరకు తన చీ హ్యాండిల్‌లో సమాధానం ఇచ్చారు. "రాష్ట్రకవి కువెంపు, మన నాద గీతంలో, 'జయ భారత జననీయ తనుజాతే, జయ హే కర్ణాటక మాథే' అని పోస్ట్ చేశారు. కాంగ్రెస్ విభజన రాజకీయాలు చేస్తోందని ఆరోపిస్తూ, "కాంగ్రెస్ పార్టీకి 'విభజించు ? పాలించు' చరిత్ర ఉందని ఆరోపించారు. దాని ఎంపీ డీకే సురేష్ ఇప్పుడు ఉత్తర ? దక్షిణాదిని విభజించాలని కోరుతూ మళ్లీ ట్రిక్ ప్లే చేస్తున్నారు" అని బిజెపి ఎంపి విమర్శించారు. యూపీఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటి కంటే ప్రధానమంత్రి నరేంద్రమోదీ హయాంలో పన్నుల విభజన చాలా ఎక్కువైందని ఆయన అన్నారు. "2009-14 నుండి ఐఖం-2 సమయంలో కర్ణాటకకు పన్నుల పంపిణీ రూ. 53,396 కోట్లుగా ఉండగా, 2014-19లో నరేంద్ర మోదీ ప్రభుత్వ హయాంలో రూ. 1.35 లక్షల కోట్లు దాటింది" అని సూర్య పేర్కొన్నారు. అటు ఇటీవల ఐదు రాష్ట్రాలకు జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో బీజేపీ రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లలో గెలిచింది. తెలంగాణలో ఆ పార్టీ 8 సీట్లకే పరిమితమైంది. దీనిపై సామాజిక మాధ్యమాలలో వాదోపవాదాలు సాగుతున్నాయి. ఎన్నికల ఫలితాలు వచ్చాకా కొంతమంది వ్యక్తులు, దక్షిణ బారతాల మధ్య విభజన చిచ్చు రగిల్చేందుకు ప్రయత్నిస్తున్నారంటూ ఓ జర్నలిస్టు పోస్టు చేసిన వీడియోను ప్రధాని నరేంద్ర మోదీ కూడా రీపోస్టు చేశారు. "ఈ విభజన అజెండా పట్ల జాగ్రత్తగా ఉండాలి. 70 ఏళ్ళ ఈ అలవాటు అంత తొందరగా పోదు" అని ప్రధాని మోదీ రాశారు. దీనికితోడు డీఎంకే ఎంపీ సెంథిల్ కుమార్ పార్లమెంటులో హిందీ బెల్ట్ రాష్ట్రాలలో బీజేపీ గెలుపుపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. కానీ, తరువాత తన వ్యాఖ్యలపై క్షమాపణలు చెప్పారు. జమ్మూ కశ్మీర్‌కు సంబంధించిన రెండు బిల్లుపై పార్లమెంటులో జరిగిన చర్చలో సెంథిల్ కుమార్ మాట్లాడుతూ " గోమూత్ర రాష్ట్రాలుగా పిలిచే హిందీ బెల్ట్ రాష్ట్రాలలోనే బీజేపీ బలంగా ఉందని ఈ దేశ ప్రజలు నమ్ముతున్నారు. అక్కడ మాత్రమే ఆ పార్టీ గెలవగలదు" అన్నారు. అలాగే "మీరు దక్షిణ భారతంలో అడుగుపెట్టలేరు. మేం తమిళనాడు, కేరళ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్నాటకలలో బలంగా ఉన్నాం. అందుకే మీరు వీటిని కేంద్ర పాలిత ప్రాంతాలుగా ప్రకటించి మీరు పరోక్షంగా అధికారం చెలాయించినా మేమేమీ ఆశ్చర్యపోము. ఎందుకంటే కలలలో కూడా మీరు దక్షిణాది రాష్ట్రాలలో అధికారంలోకి రాలేరు" అన్నారు. జమ్మూ కశ్మీర్ రిజర్వేషన్ (సవరణ) చట్టం, జమ్మ కశ్మీర్ పునర్వ్యవస్థీకరణ చట్టంపై జరిగిన చర్చ సందర్భంగా సెంథిల్ కుమార్‌పై విధంగా మాట్లాడారు. అయితే అధికార భారతీయ జనతా పార్టీ, కాంగ్రెస్ పార్టీ కూడా సెంథిల్ వ్యాఖ్యలను ఖండాంచాయి. డీఎంకే కూడా సెంథిల్ వ్యాఖ్యలకు దూరంగా ఉంది. దీనిపై తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు కె. అన్నామలై స్పందిసస్తూ " ఉత్తర భారతం వారిని పానీపూరి అమ్మేవారుగానూ, టాయిలెట్లు కట్టేవారంటూ విమర్శ చేసిన డీఎంకే ఎంపీ 'ఇండి కూటమి'లో భాగస్వామి అయిన ఎంపీ గోమూత్రం గురించి పరిహసిస్తున్నారు" అన్నారు. అయితే సెంథిల్ కుమార్ పార్లమెంటులో తాను చేసిన వ్యాఖ్యలపై క్షమాపణలు చెప్పారు. కానీ బీజేపీ ఈ వ్యాఖ్యలపై ఇంకా కోపంగానే ఉంది. కేంద్రమంత్రి మీనాక్షి లేఖి ఈ వ్యాఖ్యలు 'సనాతన సంప్రదాయాన్ని, సనాతన వాదులను' అవమానించడమేనన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట వీరుడు, కార్మిక నాయకుడు, ఉర్దూ కవి ముఖ్దుం మొహియుద్దీన్ -నేడు అయన జయంతి

ముఖ్దుం మొహియుద్దీన్ 1908 ఫిబ్రవరి 4న మెదక్, హైదరాబాద్ స్టేట్ లో ఆయన జన్మించారు. బతకడానికి పెయింటింగ్స్, సినిమా తారల ఫొటోలు అమ్మాడు. ట్యూషన్లు చెప్పాడు, పత్రికల్లో పనిచేశాడు. ఆయన రాసిన 'గోథే ప్రేమ లేఖలు' 'మక్తబా' అనే స్థానిక ఉర్దూ పత్రిక అచ్చేసింది. ఉస్మానియా యూనివర్సిటీలో మఖ్దూమ్ (1934-37) హాస్టల్‌లో ఉండేవాడు. అక్కడ తన తొలి కవిత 'టూర్' 1934లో రచించాడు. మఖ్దూమ్, కవి గా, నాటక రచయితగా, నటుడిగా ప్రసిద్ధుడయ్యాడు. 1934లో బెర్నార్డ్ షా నాటకానికి 'హోష్ కె నా ఖూన్' అనే ఉర్దూ అనుసరణ రాసి హైద్రాబాద్‌లో రవీంద్రనాథ్ ఠాగూర్ సమక్షంలో ప్రదర్శించాడు. గురుదేవులు ఆ నాటకం చూసి ఆనందం పట్టలేక, నాటక ప్రదర్శన అయిపోగానే స్టేజిపైకి వెళ్ళి మఖ్దూమ్‌ని అభినందించి, తన శాంతినికేతన్‌కు వచ్చి చదువుకోవాల్సిందిగా ఆహ్వానించాడు. మఖ్దూమ్ 'మర్షదే కామిల్' అనే మరో నాటకం రాశాడు. 1937లో మఖ్దూమ్ తన 29వ యేట ఎం.ఎ. డిగ్రీ తీసుకున్నాడు. 'ఉర్దూ నాటకం'పై ఒక పరిశోధన పత్రం కూడా రాశాడు. హైకోర్టు పక్కన గల సిటీ కాలేజీలో అధ్యాపకుడిగా ఉద్యోగం దొరికింది. కమ్యూనిస్టు రహస్య పత్రిక 'నేషనల్ ఫ్రంట్' సంపాదించి చదివేవాడు. 1930-40లలో హైద్రాబాద్‌లో 'స్టూడెంట్స్ యూనియన్' ప్రారంభించాడు. 1940లో తన సహచరులతో కలిసి కమ్యూనిస్టు పార్టీలో చేరాడు. చంద్ర రాజేశ్వరరావు, గులాం హైదర్, రాజ బహుదూర్ గౌర్, హమీదలీ ఖాద్రీ లాంటి నాయకులతో కలిసి పనిచేస్తుండేవాడు. "రైతుకు రొట్టె నివ్వని పొలమెందుకు, కాల్చేయండి ప్రతి గోధుమ కంకిని!" అనే ఇక్బాల్ కవితను నినదించేవాడు. అక్తర్ హుస్సేన్ రాయ్‌పురి, సిబ్తె హసన్‌లతో కలిసి హైద్రాబాద్‌లో 'అభ్యుదయ రచయితల సంఘం' స్థాపించాడు. సరోజినీ నాయుడు నివాసమైన గోల్డెన్ త్రెషోల్డ్లో డాక్టర్ జయసూర్య, జె.వి.నరసింగరావులతో కలిసి సాహిత్య, సామాజిక, రాజకీయ అంశాలపై చర్చలు జరుపుతుండేవాడు. చార్మినార్ సిగట్ ఫ్యాక్టరీ, బట్టల గిర్నీ, అల్విన్, షాబాద్ సిమెంట్, ఎన్ ఎస్సార్ రైల్వే ఎంప్లాయిస్, ఎలక్ట్రిసిటీ, సి.డబ్ల్యు.డి. మున్సిపాలిటీ, బటన్ ఫ్యాక్టరీ వంటి వందల కంపెనీల్లోని కార్మిక సంఘాలకు మఖ్దూమ్ అధ్యక్షుడయ్యాడు. అహో రాత్రులు వారి సంక్షేమం కోసం కృషి చేశాడు. స్టేట్ అసెంబ్లీలో మాట్లాడినా, బయట కార్మిక సంఘాలలో మాట్లాడినా ఆయన వాగ్ధాటికి ఎదురుండేది కాదు. విషయం సూటిగా, స్పష్టంగా, దృఢంగా, బలంగా చెప్పేవాడు. నల్లగొండ జిల్లా హుజూర్ నగర్ నుండి శాసనసభకు ఎన్నికయ్యాడు. 1957లో మెదక్ నుండి పార్లమెంట్‌కు పోటీ చేసి ఓడిపోయాడు. శాసనమండలికి ఎన్నికై 1969లో కన్నుమూసే దాకా కమ్యూనిస్టు నేతగా ఆ పదవిలో కొనసాగాడు. మఖ్దూం కార్మిక నాయకుడు, శాసన మండలి సభ్యుడు. ఫాసిజానికి వ్యతిరేకంగా సమసమాజ స్థాపనకోసం క్రియాశీలంగా రాజకీయాల్లో పాల్గొన్నాడు. అందరూ కలిసి భోజనం చేసే దస్తర్‌ఖాన్ల గురించి కల గన్నాడు. ప్రగతిశీల భావాలతో పీడితుల పక్షాన కలమెత్తి నమ్మిన సిద్ధాంతానికి జీవితాన్నంకితం చేసి అమరుడైనాడు. కమ్యూనిస్టు అయిన మఖ్దూం. మతాన్ని దూషించలేదు అనుసరించలేదు. హైద్రాబాద్ రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ శాఖకు తొలి కార్యదర్శి. నిజాం పాలనకు వ్యతిరేకంగా సాగిన ప్రపంచ ప్రసిద్ధ తెలంగాణ సాయుధ పోరాటంలో ముఖ్య పాత్రధారి. సాయుధ పోరాటానికి ముందు కారాగార శిక్షలు, పోరాటం తర్వాత అజ్ఞాత వాసం. హైద్రాబాద్ రాష్ట్ర శాసనసభ్యుడు (1952) శాసనమండలి సభ్యుడు, ప్రతిపక్ష నేత (1956-1969), భారత కార్మిక వర్గ విప్లవ చరివూతలో ముఖ్య పాత్రధారి. ఎఐటియుసికి జాయింట్ సెక్రటరీ. నిజాముకు వ్యతిరేకంగా తెలంగాణా సాయుధ పోరాటంలో కీలకపాత్ర పోషించాడు. ఢిల్లీలో ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ సమాఖ్య (ఎ.ఐ.టి.యు.సి.) జాయింట్ సెక్రటరీగా కొంత కాలం ఢిల్లీలో ఉన్నాడు. 1952-55 మధ్య చైనా, సోవియట్ యూనియన్, తూర్పు యూరప్ దేశాలు, ఆఫ్రికన్ దేశాలు తిరిగి వచ్చాడు. ప్రపంచ ట్రేడ్ యూనియన్ సమాఖ్య ప్రధాన కార్యాలయం వియాన్నాలో (1953-54) పనిచేశాడు. 1969, ఆగష్టు 25 తేదీన గుండెపోటుతో ఢిల్లీలో చనిపోయాడు. ఆయన పేరిట హైద్రాబాద్, హిమాయత్‌నగర్‌లో సి.పి.ఐ. రాష్ట్ర కార్యాలయం మఖ్దూమ్ భవన్ నిర్మించారు .

# ఎమ్మెల్యే, పోయిన ఎంపీ ఎన్నికల్లో, న్యాయం

## విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాదరావు



గూడూరు (ప్రజా కలం) ప్రతినిధి ఫిబ్రవరి 3,, తిరుపతి జిల్లా గూడూరు నియోజకవర్గ గూడూరులో విలేకర్ల సమావేశం నిర్వహించిన వైసీపీ ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్ రావు అసమానతలతో పేదలు గౌరవంగా ఉండలేకపోతున్నారు. చిరంజీవి పార్టీ పెడుతున్నప్పుడు రాజకీయాల్లోకి వచ్చా అజెండా ప్రకారం రాజకీయాల్లోకి వచ్చాను. రాజకీయాన్ని వ్యాపారంగా చూడలేదు. వైకాపా నాయకులు ఎవ్వరూ నన్ను దుషించలేదు. అధికారంలో ఉన్నప్పుడు పార్టీలోకి రాలేదు. కష్టకాలంలో ఉన్నాను. ప్రతి దీక్షలో పాల్గొన్నాను. విజయమ్మ , జగన్ చేపట్టిన ప్రతి దీక్షల్లో ఉన్నాను. షర్మిల పాదయాత్రకు 30 రోజులు హాజరయ్యారు. బస్సు యాత్రలో ఉన్నాను .ఉప ఎన్నికలకు ముందు జరిగిన విషయాలు ఇవి. ఏరు దాటిన తర్వాత తెప్ప తగలేసే వాడిని కాదు. 2009 నుంచి 2014 వరకు జనంలోనే ఉన్నాను. అందుకే గెలుపు నల్లేరుపై నడకే అయ్యింది. రాజీనామాల సమయంలోనూ మొదటి రాజీనామా చేసిన ఎంపి గా తొలి సంతకం. మళ్లీ ఎంపి అవకాశం ఉంటుంది అనుకున్న. విజయమ్మ కూడా కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థి, ఉద్యమకారుడిలా పార్టీ కోసం పని చేశా. అయినా ఎమ్మెల్యేగా పంపారు ఎంపీగా పార్లమెంట్ పరిధిలో 6 కార్యాలు ఏర్పాటు చేశా.

ఏ ఎంపి చేయని అభివృద్ధి చేశా ఎంపీగా రైల్వేస్, నేషనల్ హైవేస్ లో చాలా సమస్యలు పరిష్కరించా విభజన చట్టంలో దుగరాజపట్నం కోసం నిరాహార దీక్ష కూడా చేశాను. తీరంలో ముఖద్వారం అభివృద్ధికి .ఎనలేని కృషి చేశాను. ఎమ్మెల్యేగా తన వంతు పని చేసా. ఎవ్వరూ చేయలేని పనులు చేశా. సత్యవేడు, గూడూరు ఆఫర్లు ఇచ్చారు. నెల్లూరు రాజకీయాలు బాగుంటాయని గూడూరు ఎంచుకున్న 46 వేల ఓట్లు ఇచ్చిన జనం ఆశీర్వాదాలు నేను మరచిపోలేను మార్కెట్లు, రైతు బజార్ లాంటివి ప్రభుత్వ నిధులతో పూర్తి చేసా. ఫైలేరియా హాస్పటల్, పులమ్మ సత్రం ఇలా ఎన్నో నాయకులు పట్టించుకోని పనులు చేసి చుపాం. సామాజిక న్యాయం కోసం వచ్చాను కనుక అజెండా మర్చిపోలేదు సిలికా ఎమ్మెల్యేకు రాబడిగా నేను చూడలేదు. స్థానిక ప్రజలకు ఇబ్బందే. గ్రామసభల ప్రకారం ఖనిజాన్ని తీసుకోండి. వ్యాపారానికి ఎవ్వరూ అడ్డు రారు. ఎవరెవరు పేర్లు వినిపిస్తుంటే జగన్ ను కూడా అడిగాను. ప్రాణం ఉన్నంత వరకు ప్రజల్లోనే ఉంటా. ఎమ్మెల్యే పోయినా, ఎంపి ఎంపికలో న్యాయం జరుగుతుంది అని నమ్మాను. సర్వేల పేరుతో వచ్చిన నివేదికలు బాధించాయి. పనితీరులో మాత్రం ఎస్సీ ఎమ్మెల్యేలు తక్కువ కాదు 1800 గ్రామాలు వెళ్ళా. 97శాతం అటెండెన్స్, 100 సార్లు పార్లమెంట్ లో మాట్లాడా అనుభవపరుడు, ధైర్యసాలి, గూడూరు కు అవసరం. పవన్ ను కళ్యాణ్ ను కలిశాను అని రాశారు. ఎన్నికల్లో అవకాశం లేకపోవడంతో మంగళగిరికి పిలిపించి మాట్లాడారు. పవన్ ఫోన్ చేస్తే... నేనే వెళ్ళా... సంభాషణ అంతా జగన్ కు చెప్పా పార్టీ విధేయతను విస్మరించలేదు. పవన్ స్నేహాన్ని కూడా కొనసాగించా రాబోయే ఎన్నికల్లో ఎంపిగా పోటీ చేయాలని నిర్ణయిన్చుకున్న తిరుపతి ఎంపీ కి ప్రత్యేకత ఉంటుంది. సమయం వచ్చినప్పుడు ఏ పార్టీ అని ప్రకటిస్తా.

# ఎమ్మార్వో రమణయ్యను హత్య చేసిన వ్యక్తిని గుర్తించాం.

## మీడియాకు తెలిపిన సీపీ

విశాఖ, ఫిబ్రవరి 3, ( ప్రజా కలం) ఎమ్మార్వో రమణయ్యను హత్య చేసిన వ్యక్తిని



గుర్తించామని విశాఖ నగర కమిషనర్ రవిశంకర్ ప్రకటించారు. శనివారం మధ్యాహ్నం ప్రెస్‌మీట్ నిర్వహించిన ఆయన హత్య చేసిన నిందితుడి కోసం ప్రత్యేక బందాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నిందితుడు విమానం ఎక్కి వెళ్లాడని, టికెట్ బుక్ చేసిన ఆధారాలు కూడా ఉన్నాయని తెలిపారు. నిందితుడిని పట్టుకునేందుకు పది ప్రత్యేక బందాలు ఏర్పాటు చేశామన్నారు. నిందితుడిపై గతంలో ఏమైనా కేసులు ఉన్నాయా? అనేది పరిశీలిస్తున్నామని తెలిపారు. నిందితుడు చాలాసార్లు ఎమ్మార్వో ఆఫీస్‌కు వెళ్లినట్లు గుర్తించామని నిందితుడు మరింత దూరం పారిపోతాడనే కారణంతోనే కొన్ని వివరాలను చెప్పట్లేదని సిపి తెలిపారు.

# బాధ్యతలు చేపట్టిన ఎం ఆర్ ఓ వెంకట్రావు

విశాఖ పెందుర్తి ఫిబ్రవరి3 (ప్రజా కలం): పెందుర్తి తహసీల్దారుగా ఎం. వెంకటరావు బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా తహసీల్దారు వెంకటరావు మీడియాతో మాట్లా డుతూ రాష్ట్రంలో ఎన్నికల నేపథ్యంలో జరిగిన బదిలీల్లో భాగంగా శ్రీకాకుళం జిల్లా నుండి విశాఖ జిల్లా పెందుర్తి మండలానికి బదిలీపై వచ్చినట్టు తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని ఆయన పేర్కొన్నారు. మండలంలో సాధ్యమైన సమస్యలన్నీ వెంటనే పరిష్కరిస్తామని అన్నారు. నాయకులు, ప్రజలు తనకు సహకరించాలని కోరారు. ఓటర్లకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే తనదృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రతి సోమవారం గ్రీవెన్స్ ను తహసీల్దారు కార్యాలయంలో నిర్వహిస్తామని తెలిపారు. కాగా తహసీల్దారుగా నూతనంగా బాధ్యతలు సీకరించిన వెంకటరావుకు పలువురు కార్యాలయ సిబ్బంది, అధికారులు అభినందనలు తెలిపారు.

# మేడారంలో స్పెషల్ ఎట్రాక్షన్ గా మ్యూజియం

వరంగల్, ఫిబ్రవరి 3 : ఆదివాసీల జీవన విధానమే వేరుగా ఉంటుంది. ఆధునిక సమాజానికి దూరంగా అడవుల్లో, కొండల్లో జీవించే వీరంతా దాదాపుగా స్థానికంగా అడవుల్లో లభించే వాటితోనే తమకు కావాల్సిన వస్తువులు తయారు చేసుకుంటారు. ముఖ్యంగా వీరు వినియోగించే పనిముట్లు అన్ని అడవి నుంచి వచ్చినవే ఉంటాయి. మట్టిపాత్రల్లో వంట చేసుకోవడం, కర్ర బొంగుల్లో ఆహార పదార్థాలు నిల్వ ఉంచుకోవడం, గడ్డితో పేనిత తాళ్లనే వినియోగంచడం ఇలా చెప్పుకుంటే ఒకటా, రెండా వందల కొద్దీ వస్తువులు ఉంటాయి. కాలక్రమంలో వారి నుంచీ ఈ వస్తువులు మాయమవుతున్నాయి. ప్రతి పల్లెకు, గూడేలకు సైతం ఆధునిక పద్ధతులు విస్తరించడంతో చాలా మంది మైదాన ప్రాంతంలో వాడే వస్తువులనే వినియోగిస్తున్నారు. కాలగర్భంలో కలిసి పోతున్న ఈ అరుదైన వస్తువులన్నీ సేకరించి తెలంగాణ ప్రభుత్వం మేడారం జాతరలో అద్భుతమైన మ్యూజియం ఏర్పాటు చేసింది. అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులు ఈ అరుదైన వస్తువులను కన్ను ఆర్పకుండా చూస్తున్నారు. ఆదివాసి గిరిజనుల జీవనశైలి, వారు వాడిన వస్తువులతో మేడారంలో ఏర్పాటు చేసిన గిరిజన మ్యూజియం ముచ్చట గొలుపుతోంది. ఈ మ్యూజియం గిరిజనుల జీవన విధానాన్ని కళ్లకు కట్టినట్లు చూపిస్తుంది. వందల ఏళ్ల క్రితం ఆదివాసీలు వాడిన వస్తువులు, ధరించిన దుస్తులను ఇక్కడ చూడొచ్చు. మేడారం జాతర ప్రాంతంలో 5 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో 2018లో గిరిజన మ్యూజియం ఏర్పాటు చేశారు. ఆదివాసి గిరిజన మ్యూజియం. గిరిజనుల జీవనం శైలిని ప్రతిబింబించేలా ఈ మ్యూజియం రూపొందించడం విశేషం. ప్రధాన ధ్వారం నుంచి లోపలకి వెళ్లగానే ఆదివాసీల ఆరాధ్యుడు కొమరం భీం విగ్రహం కనిపిస్తుంది. ఆ తర్వా వనదేవతలైన సమ్మక్క, సారక్క జాతర విశేషాలతో కూడిన ప్రతిమలను ఏర్పాటు చేశారు.

ఇంకొంచెం ముందుకు వెళ్లగానే ఆదివాసి గిరిజనుల వందల సంవత్సరాల క్రితం వాడిన వస్తువులు దర్శనమిస్తాయి. వేట కోసం వాడిన విల్లంబులు, బాణాలు, బరిసెలు ఇతర వేట వస్తువులు మనకు కనిపిస్తాయి. మరోవైపు పండుగ వేళల్లో ధరించే వేషధారణ సంబంధించిన దుస్తులు, డోలు వాయిద్యాలు సైతం మ్యూజియంలో భద్రపరిచారు. అడవిలో దొరికే వివిధ రకాల చెట్లు వాటి వేర్లను సైతం సందర్శకుల కోసం మ్యూజియంలో ఉంచారు. అంతేకాకుండా గిరిజనులు అలంకరణలో ఉపయోగించే చేతి కడియాలు, వడ్డానం కాళ్ళ కడియాలు, తదితర అలంకరణ వస్తువులు ఇక్కడ కనువిందు చేస్తాయి. ఇక మ్యూజియంలోని మొదటి అంతస్తులో పూర్తిగా ఫోటో గ్యాలరీ కోసం ఏర్పాటు చేశారు. గిరిజనుల జీవన శైలికి సంబంధించిన గిరిజనులు వంట చేసుకోవడం, అడవికి వెళ్లడం, పశువులను తీసుకువెళ్లడం, వేట తదితర ఫోటోలు కనిపిస్తాయి. మరోవైపు మేడారం జాతరకు సంబంధించిన వన దేవతల ఫోటోలు గద్దెల వద్ద భక్తుల సందడి తోపాటు ఎడ్లబండ్లపై వచ్చే భక్తుల ఫోటోలు, శివశక్తుల పూనకాలు ఏర్పాటు చేశారు. 1980 కి ముందు ఫోటోలు సైతం కనిపిస్తాయి. అంతేకాకుండా ఈ మ్యూజియంలో గిరిజనుల జీవనశైలి మేడారం సమ్మక్క సారలమ్మలకు సంబంధించిన చరిత్ర ఆడియో, వీడియో రూపంలో వినిపించడానికి సైతం ఏర్పాటు చేశారు. జాతరకు వచ్చే ప్రతి భక్తులు ఈ మ్యూజియాన్ని సందర్శించి గిరిజనుల జీవన శైలిని ఈ మ్యూజియంలో తెలుసుకుం టున్నారు. జాతరకు వచ్చే ప్రతి భక్తులు ఈ మ్యూజియాన్ని సందర్శించి గిరిజనుల జీవన శైలిని ఈ మ్యూజియంలో తెలుసుకుం టున్నారు.

# తెలంగాణలో ఎంపీ సీట్ల కోసం రథయాత్ర

హైదరాబాద్, ఫిబ్రవరి 3, ఎన్నికలకు సిద్ధమవుతోంది బీజేపీ తెలంగాణ. ఇప్పటికే పార్లమెంట్ సెగ్మెంట్ల వారీగా సమీక్షలు, సమావేశాలు నిర్వహిస్తూ వస్తోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆశించిన మేర సీట్లు రాకపోవటంతో? వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మాత్రమే మెజార్టీ సీట్లను గెలుచుకోవాలని భావిస్తోంది. గత లోక్ సభ ఎన్నికల్లో ఏకంగా 4 ఎంపీ స్థానాలను గెలిచి సత్తా చాటింది కాషాయదళం. అయితే ఈసారి మాత్రం? రెండంకెల సంఖ్యను దాటాలని చూస్తోంది. అందుకు తగ్గట్టే కార్యాచరణను రూపొందించి? ప్రజల్లోకి వెళ్లాలని భావిస్తోంది. ఇందులో భాగంగా కీలకమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుంది. ఎన్నికలు సమీపించిన వేళ రాష్ట్రవ్యాప్తంగా రథయాత్రను చేపట్టేందుకు సిద్ధమైంది బీజేపీ తెలంగాణ నాయకత్వం. ఫిబ్రవరి 5 నుంచి ప్రారంభించే అవకాశం ఉంది. రాష్టంలోని 119 నియోజకవర్గాలను కవర్ చేసేలా ఈ యాత్రను చేపట్టనున్నట్లు పార్టీ వర్గాల మేరకు తెలిసింది. ఇటీవలే జరిగిన పార్టీ సమావేశంలో ఈ యాత్రపై చర్చించినట్లు సమాచారం. రాష్ట్రం మొత్తం కవర్ అయ్యేలా 5 క్లస్టర్లుగా విభజించి? యాత్ర సాగేలా చూస్తోంది. పార్టీ సీనియర్ నేతలు ఈ యాత్రలో పాల్గొననున్నారు. 2019 లోక్ సభ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ పార్టీ 4 సీట్లను గెలుచుకోవాలని సరికొత్త చరిత్ర సృష్టించింది. నిజానికి 2018 డిసెంబర్ లో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం ఒక్క సీటుకే పరిమితమైన బీజేపీ? ఆరు నెలల వ్యవధిలోనే జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో మాత్రమే సత్తా చాటింది. ప్రధాన పార్టీలుగా ఉన్న బీఆర్ఎస్, కాంగ్రెస్ లకు గట్టి షాక్ ఇచ్చింది. ఈసారి జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ పార్టీ 8 ఎమ్మెల్యే స్థానాలను గెలుచుకుంది. ఓటింగ్ శాతం కూడా పెంచుకుంది. ఈ నేపథ్యంలో?. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ కంటే కుండా ఎక్కువ ఎంపీ సీట్లను గెలుచుకోవాలని చూస్తోంది. ఈ ఎన్నికల్లో గతంలో నిలబడ్డిన సిట్టింగ్ ఎంపీలతో పాటు కీలక నేతలను బరిలో ఉంచేలా కేంద్ర నాయకత్వం కూడా కసరత్తు చేస్తోంది. గత నెలలోనే అమిత్ షా తెలంగాణ పర్యటనకు రావాల్సి ఉన్నప్పటికీ చివరి నిమిషంలో టూర్ రద్దు అయింది. ఒకేరోజు మూడు జిల్లాల్లో సమావేశాలు ఖరారైనప్పటికీ? అమిత్ షా టూర్ క్యాన్సిల్ అయింది. త్వరలోనే మళ్లీ అమిత్ షా రాష్ట్రానికి రానున్నారు. పలు పార్లమెంట్ సెగ్మెంట్ల నేతలతో సమీక్షలు నిర్వహించే అవకాశం ఉంది. ఈసారి దక్షిణాది నుంచి ఎక్కువ ఎంపీ సీట్లను ఆశిస్తున్న బీజేపీ? తెలంగాణపై భారీగానే ఆశలు పెట్టుకునే అవకాశం కనిపిస్తోంది. గత ఫలితాల దృష్ట్యా? ఈసారి మరింత కష్టపడితే సీట్ల సంఖ్య పెరగవచ్చని లెక్కలు వేసుకుంటోంది. ఎన్నికలు సమీపిస్తున్న దృష్ట్యా?. ప్రధాని మోదీ పర్యటనలు కూడా ఉండొచ్చని తెలుస్తోంది.



## సమ్మక్క సారలమ్మ కుర్రారం చిన్న మేడారం జాతరకు ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బిర్లా ఐలయ్య ఆహ్వానం

యాదాద్రి భువనగిరి ( జిల్లా ప్రజా కలం ప్రతినిధి) ఫిబ్రవరి 3 యాదాద్రి భువనగిరి జిల్లా లో రాజపేట మండలం లో కురారం బూరుపల్లి రెండు గ్రామాల పొలిమర్లలో వెలిసినటువంటి చిన్న మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు రెండు గ్రామాల సమ్మక్క సారలమ్మ జాతర కోసం ఇరు గ్రామాల పెద్దలు పూజారులు కలసి జాతరకు ఆహ్వానించి సౌకర్యాలు వసతులు ఏర్పాటు కోసం కోరారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతానికి చుట్టుపక్కల మూడు జిల్లాల నుండి ప్రజలు ఈ జాతరకు పెద్ద సంఖ్యలో అమ్మవార్ల మొక్కు లు చెల్లించుకోవడంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొంటారు సమ్మక్క సారలమ్మ దీవెనలు పొందేందుకు జాతరకు ప్రజలు అధిక సంఖ్యలో భక్తులు తరలి వస్తారు జాతరకు మౌలిక వసతులు సౌకర్యాలు పారిశుధ్యం అన్ని రకాలుగా వసతులు ఏర్పాటు చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ తో చరవాణి లో మాట్లాడి ఆదేశాలు జారీ చేశారు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సీనియర్ నాయకులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కలకలం రేపుతున్న ఈటెల కామెంట్స్


కరీంనగర్, ఫిబ్రవరి 3,: ఈటల రాజేందర్ తెలంగాణ రాజకీయాలకు పరిచయం అక్కరలేని పేరు. తెలంగాణ ఉద్యమ పార్టీ బీఆర్ఎస్(టీఆర్ఎస్)లో రాజకీయాల్లోకి వచ్చిన నేత. పార్టీ ఆవిర్భావం నుంచి దాదాపు రెండు దశాబ్దాలపాటు అందులో కొనసాగారు. అంచలంచెలుగా ఎదిగి నంబర్ 2 స్థానానికి చేరుకున్నారు. కానీ, నంబర్ 2 స్థానంలో ఎవరున్నా తొక్కిపడేయడం కేసీఆర్‌కు అలవాటు. గతంలో ఆలె నరేంద్ర, విజయశాంతిని కూడా అలాగే చేశారు. రెండున్నరేళ్ల క్రితం ఈటల రాజేందర్ విషయంలో అదే చేశాడు. మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయడమే కాకుండా, పార్టీ నుంచి వెళ్లిపోయేలా చేశాడు. భూ కబ్జాల ఆరోపణలతో కేసులు పెట్టించారు. దీంతో ఈటల రాజేందర్ బీఆర్ఎస్‌తో 20 ఏళ్ల అనుబంధాన్ని తెంచుకున్నారు. ఎమ్మెల్యే పదవికి కూడా రాజీనామా చేసి ఉప ఎన్నికలకు వెళ్లారు. ఆ సమయంలో కాంగ్రెస్, బీజేపీ రెండింటి నుంచి అవకాశం వచ్చినా.. కేసీఆర్‌ను ఎదుర్కోనాలంటే కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీలో చేరాలని నిర్ణయించుకుని కాషాయ కండువా కప్పుకున్నారు.ఇక రెండేళ్లుగా బీజేపీలో ఉంటున్న ఈటల రాజేందర్ ఆ పార్టీలో కీలక పదవులు కూడా నిర్వహించారు. చేరికల కమిటీ చైర్మన్‌గా పనిచేశారు. స్టార్ క్యాంపెయినర్‌గా పనిచేశారు. ఎన్నికల కమిటీ చైర్మన్‌గా బాధ్యలు నిర్వహించారు. సీనియర్ నేత అయిన రాజేందర్‌కు బీజేపీ కూడా సముచిత స్థానమే కల్పించింది. అయితే ఉప ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిచిన ఈటల మొన్నటి ఉప ఎన్నికల్లో రెండు నియోజకవర్గాల నుంచి బరిలో దిగారు. హుజూరాబాద్‌తోపాటు, గజ్వేల్ నుంచి పోటీ చేశారు. కానీ రెండింటిలో ఓడిపోయారు. కేసీఆర్ టార్గెట్ గా పనిచేసినా ఫలితం లేకపోయింది. మరోవైపు ఏడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించిన హుజూరాబాద్ ఓటర్లు కూడా ఈసారి ఈటలను ఓడించారు.ఇటీవల ఓ యూట్యూబ్ చానెల్‌కు ఇంటర్వ్యూ ఇచ్చిన ఈటల రాజేందర్ పార్టీ మార్పుపై చాలా రోజుల తర్వాత స్పందించారు. పార్టీ మారిన కొత్తలో కమ్యూనిస్టు భావాలు ఉన్న నేత బీజేపీలో ఒదుగుతారా అన్న సందేహాలు వ్యక్తమయ్యాయి. కానీ, రెండేళ్ల తర్వాత ఇప్పటికీ ఆ పార్టీలో ఇంకా ఒదిగిపోనట్లు తెలుస్తోంది. యూట్యూబ్ చానెల్ ఇంటర్వ్యూలో తాను పార్టీ మారి తప్పు చేశానని చెప్పకే చెప్పారు. తనలా ఎవరూ తప్పు చేయొద్దని సూచించారు. 20 ఏళ్లు ఉన్న పార్టీలో దక్కిన గౌరవం కొత్త పార్టీలో కోరుకోవడం అత్యాశే అవుతుందన్నారు. అయినా సర్దుకు పోతున్నట్లు వెల్లడించారు. ఇప్పుడు ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## భద్రాద్రి రామయ్యను దర్శించుకున్న హరీష్ రావు

భద్రాద్రి : భద్రాద్రి శ్రీ సీతారామచంద్రస్వామిని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు శనివారం దర్శించుకున్నారు.అయన వెంట ఎంపీ రవిచంద్ర, ఎంపీ మాలోతు కవిత, ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, ఎమ్మెల్సీ తాత మధు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య తదితరులు వున్నారు.

## బీసీల అభివృద్ధి కోసం పోరాడాలి : బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు

గజ్వేల్: 03 ఫిబ్రవరి (ప్రజా కలం ప్రతినిధి)



సిద్దిపేట జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మరియు కార్యవర్గ సభ్యులు ఉపాధ్యక్షులు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా అధ్యక్షులు కొమ్ము ఉమేష్ యాదవ్ మాట్లాడుతూ బీసీల హక్కులకు, బీసీల అభివృద్ధి కై అందరం కలిసికట్టుగా పోరాల్సిన అవసరం ఉందని వారు వ్యాఖ్యనించారు. అంతేకాకుండా రాబోయే ఎంపీ ఎలక్షన్లకు మరియు స్థానిక సంస్థల ఎలక్షన్ లో కూడా బీసీలకు 60 శాతం సీట్లు దక్కేలా అందరూ కలిసికట్టుగా పోరాడాలని వారు పిలుపునిచ్చారు. అంతేకాకుండా బీసీలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు 100 శాతం అందేలా ప్రభుత్వం చర్య తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్ర మంలో జిల్లా అధ్యక్షులు కొమ్ము ఉమేష్ యాదవ్, ఉపాధ్యక్షులు చేర్యాల తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇసంపల్లి తిరుపతి, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## గొర్రెల పంపిణీ పథకం వెంటనే అమలు చేయాలి : గొల్ల కురుమ సంఘం



గజ్వేల్:03 ఫిబ్రవరి 2024 (ప్రజా కలం ప్రతినిధి ) :

రాష్ట్ర ప్రభుత్వం వెంటనే గొర్రెల పంపిణీ పథకం వెంటనే అమలు చేయాలని గజ్వేల్ గొల్ల కురుమ సంఘం నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి కుంచారం రవీందర్ యాదవ్, కురుమ సంఘం జిల్లా నాయకులు కామల్ల భూమయ్య కురుమ, గజ్వేల్ యాదవ సంఘం ఎక్కల దేవి కనకరాజ్ యాదవ్ గజ్వేల్ లోని క్యాంపు కార్యాలయంలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రాష్ట్ర ప్రభుత్వం గొల్ల కురుమల ఆర్థికంగా అభివృద్ధి చేయాలని ప్రతి కుటుంబానికి 1,2 వ విడతలలో గొర్రెల పంపిణీ చేశారు 3వ విడతలో భాగంగా గొల్ల కురుమలు నియోజకవర్గం తో పాటు జిల్లా వ్యాప్తంగా దాదాపు 50 కోట్ల వరకు డి.డి.లు తీయడం జరిగింది. రాష్ట్ర శాసనసభ ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో ఎన్నికల కోడ్ వల్ల గత ప్రభుత్వం 3వ విడత గొర్రెల పంపిణీ చేయలేకపోయారు ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది కావున వెంటనే గొర్రెల పంపిణీ పథకాన్ని అమలు చేసి గొర్రెలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర జిల్లా వ్యాప్తంగా ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. త్వరలోనే 3000 వేల గొర్రెలతో ప్రజా భవన్ ముట్టడిస్తామని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో గజ్వేల్ మండల ఉపాధ్యక్షులు మల్లేష్ యాదవ్, ములుగు అధ్యక్షులు నూనె వెంకటేష్ యాదవ్, ఉపాధ్యక్షులు కొట్యాల బాబు యాదవ్, మార్కుక్ అధ్యక్షులు గడ్డం ప్రవీణ్ యాదవ్, జగదేవపూర్ మండల వెంకటేష్ యాదవ్, దాచారం బండి మల్లేశం, బస్వాపూర్ వెంకటేష్ యాదవ్,అక్కారం గజ్వేల్ మండల్ ఉపాధ్యక్షులు మల్లేష్ యాదవ్ గజ్వేల్ మండల్ యూత్ ప్రెసిడెంట్ లింగం యాదవ్ యాదవ్ ములుగు మండల ఉపాధ్యక్షులు బాబు యాదవ్ పలువురు, పాల్గొన్నారు.

## మేడారం మహా జాతరలో ప్లాస్టిక్ రహితంగా ఉండాలి మంత్రి సీతక్క

హనుమకొండ ఫిబ్రవరి 3 ప్రజా కలం ప్రతినిధి

ప్లాస్టిక్ రహిత – పర్యావరణ పరిశుభ్రరత మేడారం మహా జాతర–2024 నిర్వహణ కొరకు %ITDA% ఏటూరునాగారం ఆధ్వర్యంలో 200 గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులతో ర్యాలీ కార్యక్ర మానికి ముఖ్యఅతిధిగా రాష్ట్ర పంచాయతీరాజ్ & గ్రామీణ అభివృద్ధి మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి అనసూయ సీతక్క హాజరై, కార్యక్రమాన్ని ఉద్దేశించి



మాట్లాడుతూ మేడారం కు వచ్చే భక్తులందరూ ప్లాస్టిక్ రహిత సంచులను కాటన్ సంచులను మాత్రమే ఉపయోగించాలని సమాజంలో ఉన్నటువంటి వన్యప్రాణులకు, ప్రజలకు గాని హాని కలిగించేటటువంటి ప్లాస్టిక్ ను నిషేధించాలని కోరనైనది. అలాగే ఈ యొక్క మేడారం జాతర ప్లాస్టిక్ రహిత జాతరగా విజయవంతంగా నిర్వహించుటకు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులందరు ఈ యొక్క సమాచారాన్ని ప్రజలకు అందరికీ అదేవిధంగా చూడాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి , ఐఏఎస్, అంకిత్, ఐఏఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఐటిడిఏ ఎటూర్ నాగారం,శ్రీజ ఐఏఎస్ అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) తో కలిసి గుడి ఆవరణలో పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించడం జరిగింది. 24 లక్షలు విలువగలిగిన ఫుడ్ ట్రక్ వాహనాలను పారంభం ర్యాలీ అనంతరం ఐటీడీఏ ఆధ్వర్యంలో MSME పథకం ద్వారా రెండు గిరిజన JLG లకు 24 లక్షలు విలువగలిగిన ఫుడ్ ట్రక్ వాహనాలను హనుమంతరావు డైరెక్టర్ పంచాయతీరాజ్, కలెక్టర్, ప్రాజెక్ట్ ఆఫీసర్ ఐటిడిఏ , అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) తో కలిసి ప్రారంభించి JLG సభ్యులకు అందజేయడం జరిగింది.

## టీడీపీ తీర్థం పుచ్చుకోనున్న వైసీపీ ఎమ్మెల్యే ?

మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ టీడీపీలో చేరేందుకు సిద్ధమయ్యారు. ఈ నెల 8 తరువాత ఆయన పార్టీ మారే అవకాశం ఉంది. సిద్ధం సభకు తాను హాజరుకాబోనని కూడా ఆయన ఇప్పటికే స్పష్టం చేశారు. తన నియోజకవర్గంలో మంత్రి జోగి రమేశ్ జోక్యం చేసుకుంటున్నారంటూ వసంత కృష్ణ ప్రసాద్ గతంలో సీఎం జగన్ దృష్టికి తీసుకెళ్లారు. అయితే, సీఎం ఈ విషయాన్ని పెద్దగా పట్టించుకోలేదని సమాచారం. ఈ క్రమంలో ఇటీవల సీఎం ఎమ్మెల్యేను పిలిపించి చంద్రబాబు, నారా లోకేశ్పై విమర్శలు చేయాలని కూడా సూచించారట. విమర్శలు చేసే వారినే తన వారిగా గుర్తిస్తానని స్పష్టం చేశారట. కానీ, ఇది తనవల్ల కాదని వసంత కృష్ణ ప్రసాద్ చెప్పినట్టు తెలిసింది. మరోవైపు, వసంత కృష్ణప్రసాద్ ఇప్పటికే రెండు సార్లు నారా లోకేశ్తో భేటీ అయ్యారు. ఈ నేపథ్యంలోనే వైసీపీ శుక్రవారం జడ్పీటీసీ తిరుపతి రావు యాదవ్ను ఇంచార్జ్గా ప్రకటించింది. ఇదిలా ఉంటే, నియోజకవర్గంలో పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు కూడా చెల్లించలేదని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ తెలిపారు. పనులు చేసిన పార్టీ నేతలు ఆస్తులు అమ్ముకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

# సైబర్ నేరాలపై అవగాహన

## అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మవద్దు: ఎస్.ఐ. చంద్రమోహన్




గజ్వేల్ నియోజకవర్గం: 03 ఫిబ్రవరి 2024(ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ నియోజకవర్గం లోని మునిగడప జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థిని, విద్యార్థులకు యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, నిర్మూలన గురించి, మానవ అక్రమ రవాణా నిర్మూలన, గుడ్ టచ్, బాడ్ టచ్, సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించిన జగదేవపూర్ ఎస్.ఐ చంద్రమోహన్ గజ్వేల్ షీటీమ్ ఏఎస్ఐ శ్రీరాములు.

ఈ సందర్భంగా ఎస్సై చంద్రమోహన్ మాట్లాడుతూ అందరూ కలిసిమెలిసి ఉండాలని ఒకరికొకరు చదువులో సహాయం చేసుకుంటూ ఒక లక్ష్యం, గోల్ ఏర్పాటు చేసుకుని దానికనుగుణంగా కష్టపడి చదువు కోవాలని అన్నారు. ఎవరు కూడా బాల్య వివాహాలు చేసుకొని భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని బాల్య వివాహాలు, మానవ అక్రమ రవాణా గురించి సమాచారం ఉంటే మాకు తెలియజేయాలని సూచించారు. సెల్ ఫోన్స్ అవసరం మేరకు ఉపయోగించాలని, ఎవరు కూడా సైబర్ నేరాలకు గురికావద్దు అని, తెలియని వ్యక్తులు నుండీ వచ్చే మెసేజ్ లకు రెస్పాండ్ కావద్దని, బ్యాంక్ అధికారులము అంటు ఎవరైనా ఫోన్ చేసి అకౌంట్ వివరాలు అడిగితే చెప్పొద్దు,విద్యార్థులను ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ చేసిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మహిళలు యువతులు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా షీ టీమ్ నెంబర్ 8712667434 కాల్ చేయాలని సూచించారు. మహిళల రక్షణకు ఎల్లప్పుడు షీటీమ్ అండగా ఉంటుందని తెలిపారు. అపరిచిత వ్యక్తులను నమ్మవద్దు, ఈ వయసులో ప్రేమ పెళ్లి అంటూ చెప్పే వారి మాటలు నమ్మవద్దని సూచించారు. తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తెరిగి చదువుకోవాలని మనిషి జీవితాన్ని మార్చేది చదువు ఒక్కటేనని చదువు ఉంటే ఎక్కడైనా బతుకుచ్చని హాతెలిపారు. ఇష్టపడి చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ కనకయ్య, అధ్యాపకులు, గజ్వేల్ షీటీమ్ బృందం శ్రీరాములు ఏఎస్ఐ, కానిస్టేబుళ్లు రామచంద్రారెడ్డి, మహేష్, మహిళా కానిస్టేబుల్ శ్యామల, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలను నిరుపేదలకు, అర్హులకు అందించేందుకు కృషి చేస్తుంది

### రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ..

హనుమకొండ ఫిబ్రవరి 3 ప్రజా కలం ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలను నిరుపేదలకు, అర్హులకు అందించేందుకు కృషి చేస్తుందని రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. హనుమకొండ బస్టాండ్ ఆవరణలో హనుమకొండ నుండి బెంగళూరుకు నడిచే నాలుగు ఏసీ స్లీపర్ (లహరి) బస్సులను శనివారం సాయంత్రం ప్రత్యేక పూజల అనంతరం మంత్రి ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి ప్రారంభించారు. ఆర్టీసీలో కారుణ్య నియామకాలకు సంబంధించిన పత్రాల ప్రదానోత్సవ కార్యక్రమ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో రాష్ట్ర మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకుంటున్నారని అన్నారు. వరంగల్ నుండి హైదరాబాద్ లాంటి నగరాలకు వైద్య చికిత్సలు తీసుకునేందుకు వెళ్లి రావడానికి నిరుపేద మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ద్వారా మేలు జరుగుతుందన్నారు. ఆరోగ్యాన్ని ప్రసాదించడంలో మహిళలకు ఆర్టీసీ దోహద పడుతుందన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారానే కారుణ్య నియామకాలు వచ్చాయన్నారు. ఉద్యోగ భద్రత రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగం పొందిన కండక్టర్లు బాధ్యతాయుతంగా పనిచేసి మంచి పేరును తెచ్చుకోవాలని, ఆర్టీసీకి మంచి పేరుని తీసుకురావాలన్నారు. ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉద్యోగ నియామకాలకు చేపట్టడం జరిగిందన్నారు. ఎల్బీ స్టేడియంలో 7వేల మంది స్టాఫ్ నర్స్ ల నియామకం జరిగిందన్నారు. ఇంద్రవెల్లి సభలో రానున్న 15రోజుల్లో 15వేల కానిస్టేబుల్ ఉద్యోగాల నియామకం చేపడతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారని పేర్కొన్నారు. మేనిఫెస్టోలో పెట్టిన వాటిని ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తామన్నారు. కారుణ్య నియామకాల ద్వారా ఆర్టీసీలో ఉద్యోగాలు పొందిన వారికి మంత్రి అభినందనలు తెలియజేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు నాలుగు ఎసి స్లీపర్ బస్సులను ప్రభుత్వం కేటాయించిందని అన్నారు. ఈ ఏసీ స్లీపర్ బస్సులు బెంగళూరుకు నడుస్తాయన్నారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన రెండు నెలల్లోనే సంక్షేమ పథకాలు పకడ్బందీగా అమలవుతున్నాయని అన్నారు. జాబ్ మేళా ద్వారా వేలాదిమంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. 20 కోట్ల వ్యయంతో హనుమకొండ బస్టాండ్ మోడల్ బస్టాండ్ గా రూపుదిద్దుకునేందుకు ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాలు అందరికీ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఆర్టీసీ ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొందని, మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీకి మంచి జరుగుతుందన్నారు. మహాలక్ష్మి పథకంతో మహిళల కళ్ళల్లో ఆనందం కలుగుతుందన్నారు. హైదరాబాద్ వెళ్లి చికిత్స తీసుకొని వస్తున్నారంటే చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఆర్ఎం శ్రీలత మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాకు తొలిసారిగా నాలుగు ఏసి స్లీపర్ క్లాస్ బస్సులు వచ్చాయని తెలిపారు. ఈ నాలుగు బస్సులు బెంగళూరుకు నడుస్తాయన్నారు. మహాలక్ష్మి పథకం వల్ల మహిళలకు అనేక ప్రయోజనాలు కలుగుతున్నాయని అన్నారు. ఈ పథకంతో ఆర్టీసీకి మంచి గుర్తింపు దక్కుతుందన్నారు. ఇందుకు గర్వపడుతున్నట్లు తెలిపారు. ప్రజల్లో ఆర్టీసీకి మంచి గుర్తింపు వచ్చేలా మహాలక్ష్మి పథకాన్ని అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఉమ్మడి వరంగల్ జిల్లాలో కోటి 20 లక్షల మంది మహిళలు ప్రయాణించారన్నారు. ఆర్టీసీలో పనిచేసిన వారి కుటుంబాలకు చెందిన 70 మందికి కారుణ్య నియామకాల ద్వారా కండక్టర్లుగా నియమించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ నగర పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ రిజ్వాన్ భాషా షేక్, హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా మాట్లాడారు. ఈ సందర్భంగా ఆర్టీసీలో కారుణ్య నియామకాల ద్వారా కండక్టర్లుగా ఉద్యోగం పొందిన వారికి మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కె ఆర్ నాగరాజు చేతుల మీదుగా ఆర్టీసీ అధికారులు ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. ఈ సమావేశంలో ఆర్టీసీ డిప్యూటీ ఆర్ ఎం మాధవరావు, భాను కిరణ్, ఆర్ ఎం శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.





## విద్యార్థి విభాగం నూతన కమిటీలకై వినతి

కూకట్ పల్లి, ఫిబ్రవరి 03, ప్రజా కలం ప్రతినిధి:

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బిఆర్ఎస్ విద్యార్థి విభాగం మరియు బిఆర్ఎస్ యూత్ వింగ్ స్థానంలో నూతన విద్యార్థి విభాగం, యూత్ వింగ్ కమిటీలను ఏర్పాటు చేయవలసిందిగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు




వినతి పత్రం సమర్పించారు. కూకట్ పల్లి నియోజకవర్గ కార్యకర్తల ముఖ్య సమావేశం శనివారం ఎన్ కే ఎన్ ఆర్ గార్డెన్ లో ఎమ్మెల్యే కృష్ణారావు ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ముఖ్య అతిధిగా కేటీఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ యువ నాయకుడు భత్తుల చైతన్య యాదవ్ నేతృత్వంలో ఎమ్మెల్యే కృష్ణారావు సమక్షంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నూతన విద్యార్థి కమిటీ, మరియు యూత్ వింగ్ కమిటీలను ఏర్పాటు చేయవలసిందిగా కోరుతూ కేటీఆర్ కు వినతి పత్రం అందించడం జరిగింది. సానుకూలంగా స్పందించిన కేటీఆర్ త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా నూతన కమిటీలను వేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంతోష్ యాదవ్, ఉడిగి మహేష్, అఖిల్ యాదవ్, ఫణి, విశ్వనాథ్ రెడ్డి, లోకేష్ రెడ్డి, భాస్కర్, జీవన్, వరాహ, నందు, భీమ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ బోల్తా - డ్రైవర్ మృతి

దుబ్బాక / దౌల్తాబాద్ ప్రజాకలం ప్రతినిధి ఫిబ్రవరి 03.

మండలంలోని దొమ్మాట గ్రామానికి చెందిన డ్రైవర్ గడ్డమీది తిరుపతి గౌడ్ (55) ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తాపడి శనివారం మృతి చెందాడు. స్థానికుల



కథనం ప్రకారం గ్రామంలోని పొలంలో కేజీవీల్స్ ట్రాక్టర్తో దున్నుతుండగా, ప్రమాదవశాత్తు పొలంలో బోల్తాపడింది. ట్రాక్టర్ ఇంజిన్ కింద బురదలో ఇరుక్కున్న తిరుపతి గౌడ్ అక్కడిక్కడే మృతి చెందాడు. మృతుని కుమారుని ఫిర్యాధు మేరకు ఏఎస్సై సాయిలు కేసు నమోదు చేసి శవ పంచనామా నిర్వహించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ఏరియా ఆస్పత్రికి తరలించారు.




## పేదల కడుపు నింపడమే నా ధ్యేయం బ్రదర్ కానిస్టేన్

హనుమకొండ ఫిబ్రవరి 3 ప్రజా కలం ప్రతినిధి

పేదల కడుపు నింపాలని రోజుకు ఐదు నుండి పదిమంది పేదలకు భోజనాన్ని పంపిణీ చేస్తున్న స్కైజైన్, ఎర్త్ ఫౌండర్ అధినేత బ్రదర్ కానిస్టేన్ .. 1978 సంవత్సరంలో బ్రదర్ కానిస్టేన్ వరంగల్ మహా నగరంలో చాలా పేదరికంలో అడుగుపెట్టానని అన్నారు. అప్పటినుండి గుమస్తా పని చేసుకుంటూ ఒక కంపెనీ స్థాపించి ఇప్పుడు పేదరికంలో ఉన్నవారికి నెలవారి పేరు మీదుగా 25 మంది వృద్ధులు మరియు వితంతువులకు 300 రూపాయల చొప్పున అందిస్తున్నానని తెలిపారు.వెల్ మార్క్ కంపెనీ పేరు మీద వందమందికి జీవనోపాధిని కల్పిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ జీడిఎన్ జాన్ పాల్గొన్నారు.

## గద్దర్ విగ్రహానికి ముంబైకర్ల సంఘీబావం

ముంబై:(ప్రజా కలం ప్రతినిధి) ఫిబ్రవరి 03


గొప్ప బహుజనవాది, ప్రజా యుద్ధనౌక గద్దరన్న జయంతి రోజున



జరిగిన గద్దర్ విగ్రహం ఆవిష్కరణకు ముంబై మహానగరంలోని బహుజన కులాల నుంచి ఉద్యమ అభినందనలు తెలియజేశారు. హైదరాబాద్ తెల్లపూర్ లో బుధవారం జనవరి 31న అవిష్కర్ణకు ముంబై తెలంగాణ బహుజన ఫోరం (ఎంటిబిఎఫ్) తరఫున ఆయన త్యాగానికి సెల్యూట్ చేశారు. ఇదేగాకుండా తెలంగాణలోని మెదక్ జిల్లాను గద్దర్ జిల్లాగా ప్రకటించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని వారు కోరారు. జిల్లా నామకరణకు మరియు విగ్రహానికి అభివాదం చేస్తున్న వారిలో ముంబై బహుజన ప్రముఖ నేతలైన కాషవెని చంద్రన్న బెస్త, తడకపల్లి నరేష్ రజక, కల్లూరి లక్ష్మణ్ రజక, భోగ సుదర్శన్ పద్మశాలి, సృష్టి మీడియా ఎడిటర్ చింతల లక్ష్మణ్, ఎడిటర్ బద్ది హేమంత్ కుమార్, నాగుల మల్లేష్ గంగపుత్ర, గవ్వల శ్రీనివాస్ కురుమ, సి.ఎచ్ గణేష్ ముదిరాజ్, కార్మిక నేతలైన సిరిపంగి రవీందర్, చౌవల్ రమేష్, దర్శనం కృష్ణయ్య మహారాజ్, వడ్డి సూర్య నారాయణ, సంటి శంకర్ మహారాజ్, బందు రనావత్ నాయక్, బత్తుల వీరాంజనేయులు గౌడ్, గాయకులు భీంరత్న మాలజీ, మూల్ నివాసి మాలజీ తదితర్లు దిల్సే సంఘీభావం ప్రకటించారు.

# కాంగ్రెస్ మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చింది - కేటీఆర్

## - నెల రోజుల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చకుంటే ప్రజా ఉద్యమం చేస్తాం



కూకట్ పల్లి, ఫిబ్రవరి 03, ప్రజా కలం ప్రతినిధి:

కూకట్పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని శనివారం కూకట్పల్లిలోని ఎన్ కే ఎన్ ఆర్ గార్డెన్స్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఆ హామీలను నెరవేర్చకుండా పాలన సాగిస్తుందని అన్నారు. తాము వంద రోజుల పాటు వేచి చూస్తామని, ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే ప్రజలతో కలిసి ప్రజా ఉద్యమాలు చేపడుతామని తెలిపారు. ఫ్రీ బస్ పథకానికి తాము వ్యతిరేకం కాదని, కానీ సరైనన్ని బస్సులు లేకుండా పథకం అమలు చేయుటం వల్ల బస్సులలో ప్రయాణించే మహిళలు, పురుషులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు.

ఫ్రీ బస్ పథకం వల్ల ఆటో డ్రైవర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ రోజు వరకు 16 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారని, రాష్ట్రంలోని ఆటో డ్రైవర్లకు ప్రతి నెల పదివేల రూపాయలు సహాయం అందించాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్ లో తెలంగాణ గళం వినిపించాలంటే రానున్న ఎన్నికలలో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

అనంతరం ఎమ్మెల్యే కృష్ణారావు మాట్లాడుతూ కూకట్ పల్లి నియోజకవర్గంలో భారీ మెజారిటీతో తాను గెలిచాను అంటే దానికి కేటీఆర్, నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమమే ముఖ్య కారణమని అన్నారు. అలాగే ఎంతో నిబద్ధతతో పనిచేసే కూకట్ పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలే తనకు అండగా ఉండి ఇంత మెజారిటీ సాధించడానికి కృషి చేశారని వారిని ఎప్పటికీ మర్చిపోనని అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గానికి గతంలో పదవుల పంపకం విషయంలో కొంత అన్యాయం జరిగిందని భవిష్యత్తులో కూకట్ పల్లి నియోజకవర్గానికి పెద్దపీట వేయాలని కోరగా దానికి కేటీఆర్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. అలాగే ఎంతో విజన్ ఉన్న నాయకుడు కేటీఆర్ అని భవిష్యత్తులో కాబోయే ముఖ్యమంత్రి అని కొనియాడారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మరోసారి కూకట్ పల్లి నియోజకవర్గం నుంచి భారీ మెజారిటీ అందిస్తామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శంబిపూర్ రాజు, కూకట్ పల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ సతీష్ అరోరా, నియోజకవర్గ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## భూతగాదాల నేపథ్యంలో గొడ్డలితో దాడి చేసిన వ్యక్తిపై హత్యాయత్నం కేసు నమోదు

### ఎల్లారెడ్డి ఎస్సై బొజ్జ మహేష్

ఎల్లారెడ్డి ఫిబ్రవరి 03 ప్రజా కలం ప్రతినిధి : భూతగాదాల నేపథ్యంలో ఒకరిపై గొడ్డలితో దాడి చేసిన వ్యక్తిపై హత్యాయత్నం కేసు నమోదు చేసినట్లు ఎల్లారెడ్డి ఎస్సై బొజ్జ మహేష్ తెలిపారు. ఆయన తెలిపిన ప్రకారం ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఎల్లారెడ్డి మండలంలోని సాతేల్లి గ్రామానికి చెందిన మాసగళ్ల దేవయ్య, సదానందం ఇద్దరు అన్నదమ్ములు. వీరిరువురి మధ్య తల్లిదండ్రుల నుండి వారసత్వంగా వచ్చిన 14 గుంటల వ్యవసాయ భూమి ఉంది. ఈ భూమిలో ఇరువురు అన్నదమ్ములు చెరి 7 గుంటల చొప్పున భూమిని పంచుకొని వ్యవసాయం చేసుకుంటున్నారు. కాగా దేవయ్య దురదృష్టవశాత్తు 22 సంవత్సరాల క్రితం మరణించాడు. అనంతరం అతని ఏడు గుంటల భూమిని తమ్ముడు సదానందం కొనుగోలు చేశాడు. తర్వాత తన వ్యక్తిగత అవసరాల నిమిత్తం ఆ 7 గంటల భూమిని అతను 8 సంవత్సరాల క్రితం వేరే వారికి విక్రయించాడు. ప్రస్తుతం సదానందం కాలు సహకరించకపోవడంతో ఇంటివద్దే ఉంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. తన అన్న దేవయ్య కుమారుడైన మాసగళ్ల ప్రవీణ్ ఒక సంవత్సరం నుండి నా భూమిలో తనకు వాటా వస్తుందని గొడవ చేసేవాడు. ఈ విషయమై పలుమార్లు గొడవలు జరిగగా, గ్రామ పెద్దల సమక్షంలో పంచాయతీ పెట్టి మాట్లాడినా ప్రవీణ్ వినలేదు. ఈ క్రమంలోనే శనివారం మధ్యాహ్నం 12 గంటలకు ప్రవీణ్ పథకం ప్రకారం గొడ్డలితో తన చిన్నాన్న సదానందం ఇంటికి వచ్చి బూతులు తిడుతూ బయటికి రారా నీ అంతు చూస్తాను అని బెదిరించాడు. ఇంట్లో నుండి బయటకు వచ్చిన సదానందం పై కల్లు సీసాతో కడుపులో దాడి చేశాడు. అంతటితో ఆగకుండా ప్రవీణ్ తన వెంట తెచ్చుకున్న గోడ్డలితో ఇష్టం వచ్చినట్లు దాడి చేశాడు. దీంతో సదానందం వీపుపై, తలపై, చేతులపై, కాళ్లపై తీవ్ర గాయాలయ్యాయి.

వెంటనే పక్కనే ఉన్న ఇరుగు పొరుగు వారు వచ్చి ప్రవీణ్ ను అడ్డుకున్నారు. దీంతో ప్రవీణ్ అక్కడి నుండి పరారయ్యాడు. తర్వాత గ్రామంలోనే ఉండే సదానందం కూతురు ఎర్రబోయిన బాలమని అత్యవసర చికిత్స నిమిత్తం క్షతగాత్రుడిని ఎల్లారెడ్డి ప్రభుత్వాసుపత్రికి తరలించింది. సదానందం ఫిర్యాదు మేరకు ప్రవీణ్ పై హత్యాయత్నం కేసు నమోదు చేసినట్లు ఎస్సై మహేష్ తెలిపారు.

## పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన (టిజివిపి) నాయకులు

నిజామాబాద్:(ప్రజా కలం ప్రతినిధి) ఫిబ్రవరి 03

నిజామాబాద్ జిల్లాలోని బొర్గం కె గ్రామం లో ప్రైమరీ మరియు హై



స్కూల్లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన (టిజివిపి) నాయకులు. ఈ సందర్భంగా తెలంగాణ విద్యార్థి పరిషత్ నగర అధ్యక్షుడు అఖిల్ మాట్లాడుతూ మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదు కేవలం సంబరు అన్నంతో సరిపెడుతున్నారూ ఈ విషయాని ఉద్దేశించి ఎంఈఓ గారికి విజిటింగ్ రవళి అని కోరగా కొన్ని అనివార్య కారణాలవల్ల రాలేకపోతున్నాను ప్రినిసిపల్ తో మాట్లాడి మెనూ ప్రకారం పంటించాలి అని ఆదేశాలు ఇస్తానని సానుకూలంగా సమాధానం ఇవ్వడం జరిగిది తప్పకుండా పాటించాలని అన్నారు. నాణ్యమైన భోజనం అందించకపోతే విద్యార్థులు తమకు సమాచారం ఇవ్వాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో మహేష్, సుజిత్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజల కలను సహకారం చేసిన ఘనత కేసీఆర్- వంటేరు ప్రతాప్ రెడ్డి



గజ్వేల్:03 ఫిబ్రవరి 2024 (ప్రజా కలం ప్రతినిధి) :

గజ్వేల్ లోని క్యాంపు కార్యాలయంలో మాజీ అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవడం కోసం ప్రాణాలు సైతం లెక్కచేయకుండా తెలంగాణ రాష్ట్ర ప్రజల కలను సహకారం చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ది అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గడచిన పది సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్ర ప్రజలను అనేక రకాల అభివృద్ధి సంక్షేమ పథకాలను గడపగడపకు అందించిన ఘనత కేసీఆర్ అన్నారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు తెలంగాణ నేలలు బీడు భూములతో ఎడారిగా దర్శనం ఇచ్చేవి అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ సారథ్యంలో అనేక ప్రాజెక్టుల నిర్మాణం చేసి కాళేశ్వరం కొండపోచమ్మ సాగర్ మల్లన్న సాగర్, రంగనాయక సాగర్ లాంటి ఎన్నో ప్రాజెక్టుల నిర్మాణం చేసి మండుటెండల్లో సైతం ఎడారిగా ఉన్న బీడు భూములను పచ్చని పొలాలు గా మార్చిన ఘనత కేసీఆర్ ది అన్నారు.

రైతు రాజ్యం చేయడానికి రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడానికి రైతులకు పెట్టుబడి సాయం కింద రైతుబంధు రైతు బీమా 24 గంటల ఉచిత కరెంటు నాణ్యమైన విత్తనాలు సకాలంలో సరఫరా చేయడం ఇలాంటి ఎన్నో రకాల ప్రోత్సాహకాలను రైతులకు అందించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్హాది అన్నారు. తెలంగాణ రాష్ట్రం కెసిఆర్ సారథ్యంలో యావత్ భారత దేశానికి అన్నం పెట్టే అన్నపూర్ణగా తెలంగాణ రాష్ట్రం అవతరించిందన్నారు.హాగజ్వేల్ నియోజకవర్గం లోని మల్లన్న సాగర్ కొండపోచమ్మ సాగర్ లాంటి ప్రాజెక్టుల నిర్మాణంతో కూడవెల్లి మరియు హల్దీ వాగు లాంటి నదులను మండుటెండల్లో సైతం గోదావరి జలాలతో పారించి జీవనదులు గా మార్చిన ఘనత కేసీఆర్హాఅన్నారు. అలా మార్చడమే కాకుండా రెండు జీవనధులలో చెక్ డ్యామ్ల నిర్మాణం చేసి నదులకు ఇరువైపులా ఉన్న వేలాది ఎకరాల లోని పొలాలకు నీరు అందించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు.

రైతులను మరియు గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేసిన ఘనత కేసీఆర్ ది అన్నారు. కానీ ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధపు మాటలతో గారెడి మాటలతో ప్రజలను మోసం చేస్తూ పబ్బం గడుపుతుందని తెలిపారు. కానీ ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో రైతులు నారుమడ్లు పోసుకొని సాగునీరు గురించి ఎదురుచూస్తున్న ప్రస్తుత పాలకులు ఇప్పటివరకు కూడా హల్దీ వాగులో నీరును వదిలిపెట్టక పోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు వెంటనే హల్దీ వాగులోకి నీరుని వదిలి పెట్టాలని డిమాండ్ చేశారు. గజ్వేల్ దుబ్బాక సిద్దిపేట మెదక్ ప్రాంతాలలో ఉన్న చెరువులను గోదావరి నీటితో వెంటనే నింపాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 40 శాతం వరకు రైతులు వరి ధాన్యాన్ని దానికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వం పై నమ్మకం లేకపోవడం అన్నారు.హాకాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 60 రోజులు గడుస్తున్న తాము రైతు భరోసా పథకం కింద ఇచ్చిన రైతుబంధును పెట్టుబడి సహాయాన్ని 15000 రైతుల ఖాతాలో జమ చేయ లేదన్నారు. వెంటనే రైతులకు రైతుబంధు అందించాలని వంటేరు ప్రతాప్ రెడ్డి డిమాండ్ చేశారు.హాఆసరా పెన్షన్లను 4000 వెంటనే అందించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.హా200 యూనిట్ల ఉచిత కరెంటును అందించాలని ప్రజల దగ్గర కరెంట్ బిల్లులు వసూలు చేయవద్దని కాంగ్రెస్ పార్టీని డిమాండ్ చేశారు.

మహాలక్ష్మి పథకంతో మహిళలందరికీ 2500 ప్రతినెలా ఇవ్వాలి అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా 500 కే గ్యాస్ సిలిండర్ అందించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమలులో ఒక్క గ్యారంటీ కూడా అమలు చేసిన దాఖలాలు లేవని ఎద్దేవా చేశారు.హాతెలంగాణ స్వరాష్ట్ర కలను సాకారం చేసిన మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఇలాంటి మహా వ్యక్తిని దృశ్య జాలంతో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు రేవంత్ రెడ్డి తన భాషను మార్చుకోవాలని హితవు పలికారు. ప్రజాస్వామ్యంలో హుందాగా మాట్లాడాలని ప్రజలకు జవాబుదారితనం గా ఉండాలని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికి రుణమాఫీ చేయలేదన్నారు కల్యాణ లక్ష్మి ఇవ్వలేదన్నారు రైతులకు బోనస్ ప్రకటించలేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ఆటో నడుపుకునే కుటుంబం యొక్క నడ్డిని కాంగ్రెస్ ప్రభుత్వం విడిచిందన్నారు

వెంటనే ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బిఆర్ఎస్ పార్టీ తరఫున ఆటో డ్రైవర్లకు అండగా ఉండి పోరాడుతామని తెలిపారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధపు మాటలు గారడీ మాటలను మానుకొని ప్రజలకు ఇచ్చిన 420 హామీలను ప్రజలకు వెంటనే అమలు చేయాలని ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను 16 స్థానాల్లో గెలిపించాలని ప్రజలను కోరారు. తెలంగాణ గళం తెలంగాణ బలం ఢిల్లీలో వినిపించాల ంటే తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

### ఉపాధి హామీ కూలీల కుటుంబాలకు

# ఉచిత విద్య..వైద్యం అందించాలి

## వ్య. కా. సం. నేత ధనుంజయ నాయుడు డిమాండ్



సూర్యాపేట:ప్రజాకలం జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 3

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వ్యవసాయ కార్మికులకు మరియు ఉపాధి హామీ పథకం లో పనిచేస్తున్న కూలీల కుటుంబాలకు ఉచిత విద్య...ఉచిత వైద్యం......అందించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు చేశారు.శనివారం ఆయన మేళ్లచెరువు మండల కేంద్రంలో పాత్రికేయులతో మాట్లాడుతూ... ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతి బడ్జెట్లో నిధుల కోత విధిస్తున్నదని, కనీసం ఈ బడ్జెట్లోనైన ఉపాధి హామీ పథకానికి నిధులు ఎక్కువ కేటాయించారని ఆశిస్తే వారికి మొండి చేయి చూపారని , 55 సంవత్సరాల నిండిన ఉపాధి కూలీలకు నెలకు 5000 రూపాయల పెన్షన్ను కేంద్ర ప్రభుత్వం ప్రకటించాలని, కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో ప్రకటించిన విధంగా రెండు కోట్ల ఇండ్లు నిర్మిస్తామని ప్రకటించిందని, అట్టి ఇండ్లలో వ్యవసాయ కార్మికులకు ప్రధాన ప్రాధాన్యత ఇచ్చి ఇండ్లు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ 10 సంవత్సరాల కాలం లో నిత్య జీవితావసర వస్తువుల ధరలు గతంలో కంటే మూడింతలు పెరిగాయని, అందువల్ల ఉపాధి కూలీలకు రోజుకు 750 రూపాయల కూలి చెల్లించి సంవత్సరానికి రెండు వందల రోజుల పని కల్పించి, ప్రతివారం డబ్బులు పంపిణీ చేయాలని ఆయన కోరారు. ఇటీవల కాలంలో ఉపాధి పథకానికి కూలీలను రాకుండా చేసేందుకు కేంద్ర ప్రభుత్వం అనేక కుయుక్తులు పన్నుతున్నది అని ,అందులో భాగంగానే రోజుకు రెండు పూటలా మస్టర్ విధానాన్ని తీసుకొచ్చిందని దానిని వెంటనే రద్దు పరచాలని ఉపాధి హామీ పథకాన్ని మున్సిపల్ కేంద్రాలకు కూడా విస్తరింప చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన వెంట సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉస్టెల నారాయణరెడ్డి, మేళ్లచెరువు మండల సిపిఐ కార్యదర్శి సారెడ్డి పాపిరెడ్డి ,సిపిఐ సీనియర్ నాయకులు గొంగిడి భద్రారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం ,సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు య ల్లబోయిన సింహాద్రి, సిపిఐ నాయకులు కత్తి శ్రీనివాసరెడ్డి ఉన్నారు.



## అగ్రంపాడు మినీ మేడారం జాతర ఏర్పాట్లను పరిశీలించిన ఏసీపీ సిఐ రవి రాజ్

హనుమకొండ ఫిబ్రవరి 3 ప్రజా కలం ప్రతినిధి

సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తామని ఏసిపి కిషోర్ కుమార్ సిఐ రవిరాజు అన్నారు. ఆత్మకూరు మండలం అగ్రంపహాడ్ గ్రామంలో మినీ మేడారం సమ్మక్క సారలమ్మ వనదేవతలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. జాతర గడువు సమీపిస్తుండడంతో భక్తులకు కావాల్సిన ఏర్పాట్లను అతి తొందర్లో ముగించాలని ఎండోమెంట్ అధికారులకు సూచించారు.

## ఉరి వేసుకుని యువకుడు మృతి


ఎల్లారెడ్డి ఫిబ్రవరి 03 ప్రజాకలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మండలంలోని భిక్కనూరు గ్రామానికి చెందిన చాకలి మోహన్ 22 అనే యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు, గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మృతుడు చాకలి మోహన్ గత కొన్ని రోజులుగా



మద్యానికి బానిసై ఏ పని చేయకుండా జులాయిగా తిరిగేవాడు. ఈ క్రమంలోనే చిన్న చిన్న దొంగతనాలకు సైతం అలవాటు పడ్డాడు. చాలాసార్లు పలుచోట్ల దొంగతనాలు చేసి దొరికిపోయాడు. తాగేందుకు డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తన తల్లి దుర్గవ్వను నిత్యం వేధించేవాడు. కొన్నిసార్లు చేయి కూడా చేసుకునేవాడని గ్రామస్తులు తెలిపారు. గత 15 రోజుల క్రితం భార్య మోహన్ తో గొడవపడి పుట్టింటికి వెళ్ళిపోయింది. అప్పటినుండి మృతుడు మానసిక వేదనకు గురై ఒంటరిగా తిరగుతూ ఉండేవాడు. శుక్రవారం రాత్రి తన ఇంట్లో దూలానికి భార్య చున్నీతో ఉరివేసుకొని మృతి చెందాడు. శనివారం తెల్లవారుజామున తల్లి దుర్గవ్వ ఇల్లు ఊడ్చేందుకు మోహన్ పడుకున్న బెడ్ రూమ్ తలుపు తట్టింది. తలుపు తీసి చూసేసరికి తన కుమారుడు ఉరి వేసుకొని కనిపించాడు. దీంతో చుట్టుపక్కల వారికి సమాచారం ఇచ్చి మోహన్ ను కిందికి దించే ప్రయత్నం చేయగా అప్పటికే అతను మృతి చెందాడు. విషయం తెలుసుకొని సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎల్లారెడ్డి ఎస్ఐ బొజ్జ మహేష్ తెలిపారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎల్లారెడ్డి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య అర్చన, తొమ్మిది నెలల కూతురు ఆద్య ఉన్నారు.

## జిపిల ప్రత్యేక అధికారులుగా బాధ్యతలు స్వీకరించిన అధికారులు

ఎల్లారెడ్డి ఫిబ్రవరి 03 ప్రజా కలం ప్రతినిధి : గ్రామ పంచాయతీల పదవీకాలం ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వం ఆయా జిపి లకు ప్రత్యేక అధికారులను



నియమించింది. దీంతో గత రెండు రోజుల నుండి పలు ప్రభుత్వ శాఖల అధికారులు తమకు కేటాయించిన గ్రామ పంచాయతీలకు వెళ్లి ప్రత్యేక అధికారులుగా బాధ్యతలు స్వీకరిస్తున్నారు. ఈ క్రమంలో శనివారం మండల విద్యాధికారి ఏవిఎం వెంకటేశం ఆజామాబాద్, సోమర్యాగడి తాండ గ్రామ పంచాయతీలకు వెళ్లి ప్రత్యేక అధికారిగా పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటినుండి గ్రామ పంచాయతీల పాలన వ్యవహారాలు ప్రత్యేక అధికారి, పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో కొనసాగనున్నాయి. తిరిగి సర్పంచ్ల ఎన్నికలు నిర్వహించే వరకు వీరు ఆయా గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులుగా కొనసాగుతారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు సంతోష్, వెంకట్ రాములు, పంచాయతీల సిబ్బంది పాల్గొన్నారు.

## మీసేవ లో సర్వర్ ప్రాబ్లం

### - సదరం క్యాంప్ స్లాట్ బుకింగ్ కోసం ఇబ్బందులు పడ్డ ప్రజలు




ఎల్లారెడ్డి ఫిబ్రవరి 03 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని తెలంగాణ భవన్ లో గల మీసేవ కేంద్రంలో సదరం క్యాంప్ కు స్లాట్లు బుక్ చేసుకునెందుకు వచ్చిన ప్రజలు సర్వర్ ప్రాబ్లం తలెత్తడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. స్లాట్ బుక్ చేసుకునేందుకు ఉదయమే మీసేవ కేంద్రానికి చేరుకున్న ప్రజలు తమ దరఖాస్తు పేపర్ల జిరాక్సతో కూడిన కవర్లను సీరియల్ లో పెట్టారు. ఎంతో ఆశతో ఉదయమే మీ సేవ కేంద్రానికి చేరుకున్నప్పటికీ సర్వర్ ప్రాబ్లం రావడంతో కేవలం ఒకే ఒక్క స్లాట్ బుక్ కావడం జరిగిందని ప్రజలు తమ ఆవేదన వ్యక్తం చేశారు. మిగతా వారంతా నిరాశతో వెనుదిరిగారు. కాగా ప్రజలు మండలాల వారిగా హెల్త్ క్యాంపులు నిర్వహించి సదరం సర్టిఫికెట్లు జారీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## యాదాద్రి భువనగిరి కాలసర్ప దేవాలయంలో ధూప దీప నైవేద్య సర్వసభ్య సమావేశం



యాదాద్రి భువనగిరి జిల్లా( ప్రజా కలం )ప్రతినిధి ఫిబ్రవరి 3 యాదాద్రి భువనగిరి జిల్లా బోనగిరి మండలం లో వాడాయి గూడెం గ్రామపంచాయతీ పరిధిలో సురేంద్రపురి దగ్గర్లో కాలసర్ప దేవాలయం ధూప దీప నైవేద్య అర్చకుల సంఘం సర్వసభ్య సమావేశం కాలసర్ప దేవాలయంలో ఏర్పాటుచేసి ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చలివేదుల రాజేశ్వర మాట్లాడుతూ రాష్ట్రంలోని సుమారు 6500 మంది ధూపదీప నైవేద్యం అర్చకులకు ఉద్యోగ భద్రత కనీస వేతనం సంబంధించి మనమందరం ఏకమై మన హక్కులను సాధించుకోవాలని అవసరమైతే ఎంతటి త్యాగానికైనా సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు

ధూప దీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ప్రతి అర్చకుడు మండలం జిల్లా రాష్ట్ర స్థాయిలోని ఏర్పాటు చేసే ప్రతి కార్యక్రమానికి హాజరై మన సంఘం ఉనికిని కాటాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా ప్రధాన కార్యదర్శి చెందోజు శివకుమార్ ఆచార్యులు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి నిమ్మల అమలేశ్వర్ జిల్లా మాజీ అధ్యక్షులు నారాయణ మణికంఠ శర్మ ఇంగువ పవన్ కుమార్ శర్మ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు హరి కీర్తి అమరేశ్వర్ శర్మ రాష్ట్ర మాజీ ప్రచార కార్యదర్శి వల్లభట్ల శ్రీనివాస్ శర్మ ఆలేరు మోటకొండూరు

మండల అధ్యక్షులు మణికంఠ శర్మ ఆత్మకూరు మోత్కూరు అడ్డగూడూరు మండలాల అధ్యక్షులు కాసినేని వెంకటేశ్వర శర్మ గుండాల మండల అధ్యక్షుడు వేణుగోపాలాచార్యులు వలిగొండ మండల కార్యదర్శి రామన్నపేట ఇన్చార్జి మంచోజు చంద్ర శేఖర ఆచార్యులు బొమ్మలరామారం మండల అధ్యక్షుడు గిరిధర్ శర్మ బోనగిరి మండల ఇన్చార్జి హరి కీర్తి వేణుగోపాల శర్మ నూతన రాష్ట్ర కార్యవర్గ సభ్యత్వానికి యాదాద్రి భువనగిరి జిల్లా నుండి ఎన్నికైన జోషి పవన్ కుమార్ పాలోజు పరిపూర్ణాచార్యులు శ్రీమతి కోదూరు విశాలాక్షి కాలసర్ప దేవాలయం చైర్మన్ గడ్డమీది సత్యనారాయణ గౌడ్ మరియు జిల్లా అర్చకులు తదితరులు పాల్గొన్నారు

## షైన్ విద్యాసంస్థల విజ్ఞాన కళా మహోత్సవ సంబరాలు




హనుమకొండ ఫిబ్రవరి 3 ప్రజా కలం ప్రతినిధి

వరంగల్ హనుమకొండ , కాజీపేట త్రినగరి లో షైనింగ్ – షైన్ "విజ్ఞాన కళా మహోత్సవ సంబరాలు" నయీమ్ నగర్ బ్రాంచ్ యందు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మక నైపుణ్యాన్ని వెలికి తీయడానికి, మన సంస్కృతి సంప్రదాయాలపై పాఠశాలలో వివిధ ప్రదర్శనలతో విద్యార్థులు వారి నైపుణ్యతను వెలిబుచ్చారు. పిల్లలకు విద్యతో పాటు కనుమరుగవుతున్న మన ఆచార వ్యవహారాలు సంస్కృతి పై అవగాహనను పెంపొందింప చేయడానికి ఈ కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా షైన్ విద్యాసంస్థల అధినేత కుమార్ యాదవ్ వీక్షించి పిల్లల మానసిక పురోగతికి దోహదం చేస్తాయని పిల్లలను ప్రశంసించారు. అదేవిధంగా డైరెక్టర్ రాజేంద్ర కుమార్ పిల్లలలో అంతర్లీనంగా దాగి ఉన్న శక్తి యుక్తులను వెలికి తీయడానికి సరైన వేదిక పాఠశాల అని కొనియాడారు. అలాగే డైరెక్టర్ రమ మేడం పిల్లల ప్రదర్శన అద్భుతంగా మన సంస్కృతిని తరతరాలకు వ్యాపింప చేసేలా ఉన్నాయని తెలిపారు. షైన్ నయీమ్ నగర్ ప్రధానోపాధ్యాయురాలు కవిత రాణి మాట్లాడుతూ పిల్లలలో అన్ని విధాల గుణాత్మక విలువలను అందించేందుకు నిర్వహించామన్నారు. విద్యార్థులు భరతనాట్యం, కూచిపూడి ఆకట్టుకునే పాటలతో పాఠశాల ప్రాంగణం మారుమోగేలా అద్భుత ప్రతిభ కనబరిచారు. చివరగా విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో షైన్ విద్యాసంస్థల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు బోధన బోధనేతర సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించారు.




## ఎస్సై మహేష్ ను సన్మానించిన ఆటో యూనియన్ నాయకులు

ఎల్లారెడ్డి ఫిబ్రవరి 03 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి నూతన ఎస్సైగా ఇటీవల పదవి బాధ్యతలు స్వీకరించిన బొజ్జ మహేష్ ను శనివారం స్థానిక ఆటో యూనియన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల, శాలువాతో



సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలని ఆటో యూనియన్ నేతలకు సూచించారు. వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలతో పాటు డ్రైవింగ్ లైసెన్స్, యూనిఫామ్ వేసుకొని ఆటోలు తోలాలన్నారు . పరిమిత సంఖ్యలో ప్రయాణికులను ఎక్కించుకోవాలని ఎస్ఐ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఆటో యూనియన్ ప్రెసిడెంట్ మహమ్మద్ మొక్రం అలీ, వైస్ ప్రెసిడెంట్ మమ్మద్ ముబిన్, క్యాషియర్ అశోక్ గౌడ్, అడ్వైజర్ రహీం, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు పూజలు చేసిన మంత్రి దామోదర్ రాజనర్సింహ

ప్రజాకలం ఫిబ్రవరి 03 : మెదక్ జిల్లా రేగోడు మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా 1 కోటి 75 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణం పనులకు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ శంకుస్థాపనలు చేశారు.సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న సమస్యలను అడిగి



తెలుసుకున్నారు. బోరంచ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను మంజూరు చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దిగంబర్ రావు మంత్రిని కోరారు.బోరంచ నుండి రేగోడు, చౌదరిపల్లి, కొత్వాల్ పల్లి చెరువులకు లిఫ్ట్ ద్వారా నీటి సరఫరా చేయలని మాజీ ఎంపిటిసి నరేందర్ మంత్రిని కోరారు.మంత్రి సానుకూలంగా స్పందించారు.మండలంలోని గ్రామాలలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఇండ్లు,రోడ్లు గ్రామాల సమస్యలను నెరవేర్చె బాధ్యత నాదేనని మంత్రి అన్నారు.అనంతరం ఆర్ ఇటిక్యాల్ గ్రామంలో శాంతప్ప మహారాజు ఆరాధన కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలను తీసుకున్నాను ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి యాదగిరి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దిగంబరావ్, పిసిసి మెంబర్ మున్నూరు కిషన్, కో ఆప్షన్ సభ్యులు చోటు మియా పిరియా యా నాయక్ ప్రజా ప్రతినిధులు,పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## నేడు హనుమాన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు

### -అభివృద్ధికె పట్టం కట్టండి ఎన్నికల అధికారులు

కూకట్ పల్లి, ఫిబ్రవరి 03, ప్రజా కలం ప్రతినిధి:

వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు ఆదివారం నిర్వహించనున్నట్లు ఎలక్షన్ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎలక్షన్ అధికారులైన రాములు, టైల్స్ శ్రీనివాస్, ఏక్ నాథ్ దున్గే మాట్లాడుతూ ఫిబ్రవరి 4 న (ఆదివారం) జరగబోయే హనుమాన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికల్లో సొంత ఇంటి యజమానులు ఇంటికి ఒక్కరు ఓటు వేసి కాలనీ అభివృద్ధికి మరియు బస్సు సౌకర్యం కొరకు కృషి చేసే వ్యక్తులను ఎన్నుకొని అభివృద్ధి కి సహకరించగలరని విజ్ఞప్తి చేసారు.

